# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
6-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:135

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్ పోర్ట్!

30 గ్రాముల రహదారి విమానాశ్రయం పరిధిలో

రాకపోకలకు నిరాకరణ

కొత్తగా బైపాస్ నిర్మాణం

- మిగతా 2వ పేజీలో



## 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు

ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలి

అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలి

జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు

# ప్రీ ప్రైమరీ స్కూళ్లు

## సాయంత్రం 4 వరకు

పాఠశాలల పనివేళలు పెంచే యోచనలో విద్యాశాఖ

ప్రస్తుతం మధ్యాహ్నం 12.30 వరకే నడుస్తున్న తరగతులు

ఇబ్బందులు ఎదుర్కొంటున్న వర్కింగ్ పేరెంట్స్

మధ్యాహ్నానికి పిల్లలను ఇంటికి తీసుకురావడంలో సమస్యలు

సాయంత్రం వరకు స్కూల్ లోనే ఉంచాలంటూ వినతులు

ఈ అంశంపై అధ్యయనానికి కమిటీ వేసిన విద్యాశాఖ

కమిటీ నివేదిక ఆధారంగానే నిర్ణయం తీసుకోనున్న సర్కారు



తెలంగాణలో ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల పనివేళల్లో మార్పులు జరగనున్నాయి. వర్కింగ్ పేరెంట్స్ పడుతున్న ఇబ్బందులను తొలగించడం మరియు ప్రైవేట్ స్కూళ్లతో పోటీగా ప్రభుత్వ స్కూళ్లను నిలపడమే లక్ష్యంగా సర్కారు ఈ దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ తీవ్ర సమాలోచనలు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న పనివేళల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న రవాణా, పర్యవేక్షణ సమస్యలను పరిష్కరించడానికి ఈ అధ్యయనం ప్రారంభమైంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4,131 ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ క్లాసులు నడుస్తుండగా, సుమారు 65 వేల మందికి పైగా చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిలిచేలా ఇక్కడి వసతులు, సమయాలను మార్చాలనే డిమాండ్ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి క్రమంగా పెరుగుతోంది.

**4 గంటల వరకు తరగతులు:** ప్రస్తుతం జిల్లాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, జంట నగరాల్లో ఉదయం 8:45 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకే ప్రీ ప్రైమరీ తరగతులు జరుగుతున్నాయి. దీనివల్ల ఉద్యోగాలు, పనులకు వెళ్లే తల్లిదండ్రులు మధ్యాహ్నానికే ఇంటికి వచ్చే పిల్లల రక్షణ పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో లాగా సాయంత్రం 4 గంటల వరకు తరగతులు నిర్వహించాలని, అప్పుడే పిల్లలు సురక్షితంగా ఉంటారని పేరెంట్స్

- మిగతా 2వ పేజీలో

---

### పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి

# కేసీఆర్ అండ!

వచ్చే ఎన్నికల్లో కుమార్తెకు టికెట్

కుటుంబ సభ్యుల పరామర్శించేందుకు తొమ్మిదిన నల్లబెల్లి రాక

పెద్ద ఎత్తున సంస్మరణ సభలు నిర్వహించాలని నిర్ణయం



3లో

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. సుదర్శన్ రెడ్డి మరణంతో తీవ్ర దుఃఖంతో ఉన్న ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఈ నెల 9న కెసిఆర్ ఆయన స్వగ్రామానికి రానున్నారు. నల్లబెల్లిలో పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి

### 'క్షుద్ర' రాజకీయంతో

# తెలంగాణకు చేటు!

పూజలు, క్షుద్ర పూజల చుట్టూ తెలంగాణ రాజకీయాలు తిరుగుతున్నాయి. సాధారణంగా ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, నిరుద్యోగం, అభివృద్ధి అజెండా చుట్టూ రాజకీయాలు తిరగాలి. కానీ తెలంగాణలో అందుకు విరుద్ధమైన పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏకంగా ప్రెస్ మీట్ పెట్టి మాజీ మంత్రి హరీష్ రావు పై ఆరోపణలు చేశారు.

సమాజానికి తప్పుడు సంకేతాలు

అధికార, ప్రతిపక్షం బాధ్యతారాహిత్యం

మూఢ నమ్మకాలు ప్రమాదకరం





**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తమిళనాడులోని తిరుచ్చి, కర్ణాటకలోని శివమొగ్గ ప్రాంతాలకు వెళ్లి తెలంగాణలో వర్షాలు పడకూడదని.. కరువు రావాలని.. ప్రభుత్వం పడిపోవాలని క్షుద్ర పూజలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. దీనికి తమ వద్ద పక్కా ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పుకొచ్చారు.

2లో



## వైసీపీలో చెవిరెడ్డి ఔట్?!

పక్కన పెట్టేసిన జగన్

తాడేపల్లి లో కనిపించని సీనియర్ నేత

2లో



## 'నల్లారి'కి ఏపీ బీజేపీ పగ్గాలు!

రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి

హై కమాండ్ గ్రీన్ సిగ్నల్

రాజ్యసభ పదవి సైతం



డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్-2026'

## గ్లోబల్ సమ్మిట్

సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు చేయాలి

సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

భారీ పెట్టుబడుల ఆకర్షణకు గ్లోబల్ సమ్మిట్ వేదికగా నిలవాలి

– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

3లో

# అసెంబ్లీకి జగన్?!

వర్షాకాల సమావేశాలకు హాజరయ్యేందుకు నిర్ణయం

సీనియర్ల నుంచి అభిప్రాయాలు సేకరణ

వెళితే మంచిదంటూ ఎక్కువ మంది అభిప్రాయం



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ అసెంబ్లీ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ హాజరు కానున్నారా? ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారా? మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అసెంబ్లీకి వెళ్లేందుకు మగ్గుచూపుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. త్వరలో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ కూటమి వ్యూహాలను అమలు చేస్తోంది.




# ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్ పోర్ట్!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** ఆదిలాబాద్ లో విమానాశ్రయ నిర్మాణ ప్రతిపాదనతో.. జిల్లాలో రహదారి వ్యవస్థలు సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. విమానాశ్రయం కోసం చేపట్టనున్న భూసేకరణలో ప్రస్తుతం వేలాదిమంది వినియోగిస్తున్న అనుకుంటా ప్రధాన రహదారి కూడా చేరనుంది. దీంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుపై దృష్టి పెట్టారు. దాదాపు 30 గ్రామాల ప్రజల రాకపోకలు అంతరాయం కలగకుండా కొత్త బైపాస్ రహదారి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ పట్టణం నుంచి ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని కచికంటి గ్రామానికి వెళ్లేందుకు శ్రీరామ్ కాలనీ, కుమ్మరి వాడ, విమానాశ్రయ ప్రతిపాదిత స్థలానికి ఆనుకొని ఉన్న ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ మీదుగా ప్రయాణిస్తున్నారు. విమానాశ్రయ నిర్మాణంతో ఈ మార్గం మూతబడనుంది.

**రూ. 5 కోట్లు మంజూరు..**

కొత్త రోడ్డు నిర్మాణం, భూ సేకరణ, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.35 కోట్లను ఆర్ అండ్ బి శాఖకు కేటాయించింది. విమానాశ్రయ నిర్మాణంతో పాటు రహదారి నెట్వర్క్ ను కూడా ఆధునీకీకరించడం ద్వారా.. ఆదిలాబాద్ జిల్లాలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తు అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయం, కొత్త రహదారులు జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు ఊతం ఇవ్వనున్నాయి.

**కొత్త రోడ్డు నిర్మాణ ప్రతిపాదన..:** ప్రత్యామ్నాయంగా కచికంటి నుంచి బంగారు గూడా ప్రధాన రహదారిని అనుసంధానించే కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. సమీపంలో కొత్త బైపాస్ నిర్మించి.. అక్కడ అవసరమైన భూసేకరణ చేపట్టనున్నారు. కొత్త రహదారిని 66 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మార్గం ద్వారా బంగారు గూడ, కచికంటి మీదుగా ఆదిలాబాద్ పట్టణానికి సులభంగా చేరుకునే అవకాశం కలగనుంది. విమానాశ్రయ నిర్మాణం వల్ల కలిగే రవాణా ఇబ్బందులు తగ్గడంతో పాటు భవిష్యత్తు ట్రాఫిక్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ రహదారిని రూపొందిస్తున్నారు.

**ఈ గ్రామాల ప్రధాన రహదారి..:** ఆదిలాబాద్ మండలంలోని యాపల్ గూడ, యశ్వంత్ గూడ, మత్తడిగూడ, బూర్నూరు, అడ్డగుట్ట, శివ ఘాట్, కుంభఝరి, టాక్లీ గ్రామాలతో పాటు సత్నాల మండలంలోని రామాయి, జామున్ ధరి, న్యూ రాంపూర్, సాత్నాల, సుందరగిరి, మాంగుర్ల, కాన్పమేడిగూడ, మేడిగూడ, జామ్నీ, మారుగూడ, తోయగూడ, సైదుపూర్, సహేజ్, సాంగ్వి, జాస్ట్ గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారిని వినియోగిస్తున్నారు. మరికొన్ని గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రం చేరుకోవడాన్ని ఈ మార్గాన్ని ఆశ్రయిస్తున్నారు. ఆదిలాబాద్ అర్బన్ పరిధిలోని బంగారు గూడ, అనుకుంటా గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన రహదారి. అటువంటి రోడ్డు విమానాశ్రయ పరిధిలో వెళ్లనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రాకపోకలు కల్పించేందుకు కొత్త రహదారి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా తీసుకుంది.

# 'నల్లారి'కి ఏపీ బీజేపీ పగ్గాలు!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టిడిపి కూటమి దూకుడుగా ముందుకు సాగుతోంది. పూర్వ వైభవం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే తెలుగుదేశం పరంగా ఆ పార్టీ, అటు జనసేన బలపడేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. కానీ ఆ రెండు పార్టీలతో చూసుకుంటే బిజెపి వెనుకంజలో ఉంది. గత కొద్దిరోజులుగా బిజెపి కార్యకలాపాలు కూడా తగ్గాయి. ఈ తరుణంలో బిజెపి హై కమాండ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఏపీ బీజేపీ పగ్గాలను మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించనున్నట్లు ప్రచారం నడుస్తోంది. కేవలం పార్టీ బాధ్యతలు మాత్రమే కాదు. త్వరలో రాజ్యసభకు సైతం నల్లారి ప్రమోట్ అవుతారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం.

**ఇటీవల మళ్ళీ తెరపైకి..:** సుదీర్ఘ విరామం తర్వాత ఇటీవల నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఏపీ రాజకీయాల్లో కనిపించారు. ప్రత్యేక మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణతో సరిహద్దు జలాల వివాదాన్ని ప్రస్తావించారు. నాడు విభజన సమయంలోనే ఈ సమస్యలు పరిష్కరించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణతో సహృద్భావ వాతావరణంలో చర్చించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. చత్తీస్గడ్ తో పాటు ఒడిస్సా తో ఉన్న నదీ జలాల వివాదాలను సైతం పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఉన్నట్టుండి కిరణ్ కుమార్ రెడ్డి బయటకు వచ్చి సరిహద్దు జలాల వివాదాల గురించి మాట్లాడడం మాత్రం హాట్ టాపిక్ అవుతుంది. తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం వినిపిస్తోంది.

**మొన్నటి ఎన్నికల్లో ఓటమి..:** మొన్నటి ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేశారు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గం అని తెలిసినా పోటీకి ముందుకు వచ్చారు. బిజెపి తరఫున బరిలో దిగడంతో పొత్తులో భాగంగా చంద్రబాబు సైతం వచ్చి ప్రచారం చేశారు. అయితే తక్కువ ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. ఓడిపోయిన ఆయనకు రాజ్యసభ పదవి వస్తుందని అంతా భావించారు. మరోవైపు ఆయన సోదరుడు టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నారు. సీఎం చంద్రబాబుతో మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ రాజ్యసభ మాత్రం అవకాశం దక్కలేదు. అయితే ముందుగా బిజెపి రాష్ట్ర పగ్గాలు ఆయనకు అందిస్తారని తెలుస్తోంది. తరువాత రాజ్యసభకు ప్రమోట్ చేస్తారని సమాచారం. టిడిపి అధినేతగా చంద్రబాబు, జనసేన అధినేతగా పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా కిరణ్ కుమార్ రెడ్డి వ్యవహరించి.. ఈ ముగ్గురు నేతృత్వంలో 2029 ఎన్నికలను ఎదుర్కోవాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది.

**చెరగని ముద్ర..:** సుదీర్ఘకాలం చిత్తూరు జిల్లా రాజకీయాల్లో నల్లారి కుటుంబానిది చెరగని ముద్ర. కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి అమర్నాథ్ రెడ్డి కాంగ్రెస్ రాజకీయాల్లో రాణించారు. ఆయన అకాల మరణంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కిరణ్ కుమార్ రెడ్డి. తక్కువ వయసులోనే అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2009లో గెలిచిన ఆయన అసెంబ్లీకి స్పీకర్ అయ్యారు. ఇంతలోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి హఠాన్మరణం చెందారు.

# 'క్షుద్ర' రాజకీయంతో తెలంగాణకు చేటు!

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఒక్క టీపీసీసీ ప్రెసిడెంట్ మాత్రమే కాదు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులంతా ఇప్పుడు అదే వ్యాఖ్యలు చేస్తుండడం హాట్ టాపిక్ అవుతుంది.

**స్పందన కూడా అలానే...**

సాధారణంగా ఇటువంటి ఆరోపణలను చాలామంది కొట్టి పారేస్తారు. ఇలాంటి ఆరోపణలు చేయడం ఏంటని చాలా తేలిగ్గా తీసుకుంటారు. కానీ ప్రతిపక్ష బిఆర్ఎస్ స్పందన అంతకంటే విచిత్రంగా ఉంది. పుచ్చకాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు గా ఉంది. భారత రాష్ట్ర సమితి నేత దాసోజు శ్రవణ్ మీడియా ముందుకు వచ్చారు. హరీష్ రావు కొల్లూరు మూకాంబికా దేవి ఆలయానికి వెళ్లి పవిత్రమైన పూజలు మాత్రమే చేశారని వాదించారు. అంతటితో ఆగకుండా సీఎం రేవంత్ రెడ్డి కూడా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డిల ప్రాబల్యాన్ని తగ్గించేందుకు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు.

**మంచి పద్ధతి కాదు..**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఈ పూజలు, క్షుద్ర పూజల చుట్టూ రాజకీయాలు తిరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజాక్షేత్రంలో గెలుపు అనేది ప్రజామోదంతో లభిస్తుంది కానీ.. క్షుద్ర పూజలతో కాదు అన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. అదే జరిగితే కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టే బదులు క్షుద్ర పూజలతో ఎక్కువ మంది గెలుస్తారు కదా. ఖరీదైన హోమాల వల్ల రాజకీయ గెలుపులు కానీ.. ప్రభుత్వాల పట్టణాలు కానీ సాధ్యపడవు. ఒకవేళ పూజల వల్లే అధికారాలు వస్తాయనుకుంటే.. గతంలో కెసిఆర్ నిర్వహించిన అఖండ చండీయాగాలు, రాజశ్యామల యాగాల తర్వాత భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండాలి కదా. ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తీర్పు ఇచ్చి కెసిఆర్ ను ఓడించారు. పూజలు చేసినప్పుడు గెలిచారంటే.. అంతకంటే ఎక్కువ క్రతువులు చేసినప్పుడు ఓడిపోయారని నిజానికి కేసిఆర్ స్వయంగా సాక్ష్యం. పూజల వల్ల మంచి జరుగుతుందని భావించినప్పుడే సైక్లాజికల్ గా క్షుద్ర పూజల వల్ల చెడు జరుగుతుందని భయపడతారు. ఇదంతా కేవలం మనుషుల అంధకార మానసిక భావన తప్ప శాస్త్రీయంగా ఎంత మాత్రం నిజం కాదు.

**ప్రజల్లోకి వెళ్లే ఛాన్స్..**

ఒకటి మాత్రం నిజం. తెలంగాణ రాజకీయాల్లో అధికార విపక్ష మధ్య సాగుతున్న క్షుద్ర యుద్ధం ఎంత మాత్రం సహేతుకం కాదు. ప్రజలకు వీరు ఏం సంకేతాలు ఇస్తున్నట్టు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చేతబడులు, మూఢనమ్మకాలతో అమాయకులపై దాడులు జరుగుతున్నాయి. ప్రాణాలు తీసుకోవడం వంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాల్సిన నాయకులే స్వయంగా ఆయన క్షుద్ర పూజలు చేశారు.. ఈయన మంత్రాలు చేయించారు అని వాదించుకుంటే ప్రజలు కూడా క్రమంగా ఈ మూఢ నమ్మకాలు కూపంలోకి జారుకుంటారు. అందుకే అధికార, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ముందుగా ప్రజా సమస్యలపై చర్చించాలి. క్షుద్ర పూజల పేరుతో బురద జల్లుకోవడం ఆపి.. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన, అభివృద్ధిపై దృష్టి సారిస్తే తెలంగాణ సమాజానికి శ్రేయస్కరం.

# ప్రీ ప్రైమరీ స్కూళ్లు

అంటున్నారు. సమయాన్ని పెంచాలని టీచర్లు, తల్లిదండ్రుల నుండి విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో విద్యాశాఖ చర్యలు వేగవంతం చేసింది. ఇతర తరగతుల్లాగే ప్రీ ప్రైమరీ క్లాసులు కూడా నిర్వహించాలని, సాయంత్రం వరకు వారిని స్కూళ్లలోనే ఉంచాలనే ఆలోచన చేస్తోంది. తద్వారా తల్లిదండ్రుల ఆందోళనను తగ్గించాలని యోచిస్తోంది. అయితే ఇందుకోసం అదనపు సిబ్బంది కూడా అవసరం కావడంతో.. వారి నియామకంపై కూడా చర్యలు తీసుకోవాల్సిన తప్పని పరిస్థితి నెలకొంటోంది. దీంతో అన్ని అంశాలనూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే యోచనలో ఉంది.



**అధికారుల కమిటీ ఏర్పాటు..**

ప్రీ ప్రైమరీ క్లాసుల అంశంపై లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ నాయకత్వంలో అధికారులతో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. సాయంత్రం వరకు వేళలు పెంచితే కావలసిన మధ్యాహ్న భోజన వసతి, పిల్లల పర్యవేక్షణ, టీచర్లపై పడే అదనపు భారంపై ఈ కమిటీ సమగ్ర నివేదిక అందించనుంది. ఈ అధ్యయన కమిటీ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే సమయాల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. విద్యాశాఖలో ఇప్పటికే పలు సంస్కరణలు తీసుకువచ్చిన ప్రభుత్వం ఈ విషయంలోనూ సానుకూల నిర్ణయమే తీసుకుంటుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి విద్యాశాఖ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉండడంతో ప్రతి అంశాన్నీ ఆయన సూక్ష్మ స్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్రయోజనం కలిగించే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీలో చెవిరెడ్డి ఔట్?!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో :** చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టేశారా? పార్టీ కార్యాలయంలో చెవిరెడ్డి ఎందుకు కనిపించడం లేదు? గత కొద్ది రోజులుగా దీనిపై అనేక రకాలుగా చర్చ నడుస్తోంది. అయితే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అసలు విషయం తెలియడంతోనే ఆయనను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మద్యం కుంభకోణంలో భారీగా ఆయన లబ్ధి పొందినట్లు జగన్కు తెలిసింది. ఆ పై టిడిపి అనుకూల మీడియాతో ఆయన సాన్నిహిత్యం బయటపడింది. టిడిపి ముఖ్యులతో ఆయనకు మంచి స్నేహం ఉన్నట్లు కూడా జగన్మోహన్ రెడ్డి వద్ద సమాచారం ఉంది. అందుకే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగన్ పక్కన పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది.

**జగన్ ప్రోత్సాహం..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత ఆ పార్టీలో చేరారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి ఆయనను ఎంతగానో ప్రోత్సహించారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గ టికెట్ ఇచ్చారు. 2014లో బలమైన మహిళా నేతగా ఉన్న గల్లా అరుణ కుమారి పై చెవిరెడ్డిని ప్రోత్సహించారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించారు చెవిరెడ్డి. జగన్మోహన్ రెడ్డికి బాగా దగ్గరయ్యారు. 2019లో రెండోసారి గెలవడంతో వైసిపి ప్రభుత్వంతో పాటు పార్టీలో కీలకంగా మారిపోయారు. వివిధ సమీకరణల్లో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. కానీ అంతకుమించి అన్నట్టు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యవహార శైలి ఉండేది. ఆయన ఇష్టం వచ్చినప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసే అవకాశం ఉండేది అప్పట్లో. అలా 2024 ఎన్నికలకు ముందు తాడేపల్లి కార్యాలయానికి చేరారు చెవిరెడ్డి. ఆ ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి చెవిరెడ్డికి అవకాశం కల్పించారు జగన్. ఆయన కుమారుడికి చంద్రగిరి టిక్కెట్ ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కల్పించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఇటీవల పక్కన పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది.

**ఆ కారణాలతో..**

మొన్నటి ఎన్నికలకు ముందు తాడేపల్లి కార్యాలయానికి చేరుకున్నారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. అప్పటివరకు ఐప్యాక్ టీం సర్వేలు చేస్తుండేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం. కానీ చెవిరెడ్డి సైతం తన బృందంతో సర్వేలు చేయడం మొదలుపెట్టారు. దీంతో జగన్మోహన్ రెడ్డి బయట సర్వేలు కంటే చెవిరెడ్డి పై ఎక్కువగా ఆధారపడ్డారు. కానీ చెవిరెడ్డి సర్వేలు ఫలించలేదు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత కూడా చెవిరెడ్డి విషయంలో జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. కానీ వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ఎక్కువ పాత్ర చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిది అని తేలిందట. ఆయన ఆర్థికంగా కూడా ఎక్కువగా ప్రయోజనం పొందారట. పైగా టిడిపి అనుకూల మీడియాతో భాస్కర్ రెడ్డికి మంచి సంబంధాలు కొనసాగాయట. ఆ మీడియాకు సైతం ప్రకటనల రూపంలో ఆర్థిక సాయం చేశారట. ఈ పరిణామాల క్రమంలోనే జగన్మోహన్ రెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని దూరం పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో నిజం ఎంత ఉందో చూడాలి.

# 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

హైదరాబాద్,ఆగస్ట్5: రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు. ÷–రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోనే అన్ని పక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఎ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు ? ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.






## సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో

# సర్కార్ ఆదాయానికి గండి

**ప్రతీ రోజు చేతులు మారుతోన్న లక్షల రూపాయలు**

**ఇందులో సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది వాటా ఎంత?!**

**ప్రతీ రిజిస్ట్రేషన్ కు ఇంతని రేటు ఫిక్స్ చేసిన సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది**

**సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అక్రమ వసూళ్లకు దన్నుగా నిలుస్తోంది ఎవరు?**

**సబ్ రిజిస్ట్రార్ అండదండలు ఇదంతా జరుగుతోందా?**

**అని ప్రశ్నిస్తోన్న స్థానికులు**

**జేబులు నింపుకుంటున్న అధికారులు**

**(క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి):**

**సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సర్కార్ ఆదాయానికి గండి కొట్టి అధికారులు మాత్రం తమ జేబులను ఫుల్ గా నింపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతీ రోజు సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఒకవైపు వ్యాపార, వాణిజ్య సముదాయాల రిజిస్ట్రేషన్, మరొకవైపు ఖాళీ ప్లాట్లను రిజిస్ట్రేషన్ కోసం పెద్ద సంఖ్యలో కొనుగోలు, అమ్మకం దారులు సందర్శిస్తుంటారు. ఇదే అదనుగా సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది ప్రతి రిజిస్ట్రేషన్ కు రేట్ ఫిక్స్ చేసినట్లుగా వాదనలు వినిపిస్తున్నాయి.**

సాధారణ రిజిస్ట్రేషన్ అయితే ఒక రేటు, నిబంధనలోని లొసుగులను ఆధారంగా చేసుకుని రిజిస్ట్రేషన్ తంతు పూర్తి చేస్తే మరొక రేటు ఫిక్స్ చేశారని టాక్ వినిపిస్తోంది. సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో 131 జీవో భిన్నంగా ఎల్ ఆర్ ఎస్ లో క్రమబద్ధీకరించని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినందుకు భారీ మొత్తంలో కార్యాలయ సిబ్బంది ముడుపులు దండుకున్నట్లుగా తెలుస్తోంది. అలాగే వాణిజ్య భవనాలను సైతం రెసిడెన్షియల్ భవనాలుగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా కూడా కార్యాలయ సిబ్బంది తమ చేతి వాటాన్ని ప్రదర్శించారన్న ఆరోపణలు లేకపోలేదు. సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో ప్రతిరోజు లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని, ఇందులో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది వాటా ఎంత? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అవినీతికి దన్నుగా నిలుస్తోంది ఎవరన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది. సబ్ రిజిస్ట్రార్ అండదండలు లేకుండానే కార్యాలయంలో సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఎంత మాత్రం లేదని, సబ్ రిజిస్ట్రార్ అండదండలతోనే ఈ అవినీతి అంతా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అవినీతి అక్రమాలపై పూర్తి ఆధారాలతో సమగ్ర వార్తా కథనం రేపటి సంచికలో...

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది**

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి కేసీఆర్ అండ!

**(మొదటి పేజీ తరువాయి)**

పరామర్శించనున్నారు. అదే రోజు నిర్వహించే సంస్మరణ సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారు. మరోవైపు ఈనెల 10న హనుమకొండలో జరిగే సంస్మరణ సభకు మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతారు.

**తెలంగాణ ఉద్యమ నేత..**

పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమ నేత. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి పని చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలు కూడా చూశారు. ఒకసారి ఎమ్మెల్యే కూడా అయ్యారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అందుకే ఆ కుటుంబానికి అండగా నిలవాలని కేసిఆర్ భావించారు. అయితే సంస్కరణ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లపై తెలంగాణ భవన్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. పెద్ద ఎత్తున సంస్మరణ సభలు నిర్వహించాలని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ సహచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. వరంగల్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు అందరూ ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

**మంచి అనుబంధం..**

పెద్ది సుదర్శన్ రెడ్డికి కెసిఆర్ తో మంచి అనుబంధం ఉంది. ఉద్యమ సహచరుడిగా, విశ్వాస పాత్రుడిగా మెలిగే వారు. అందుకే ఆ కుటుంబాన్ని రాజకీయంగా ప్రోత్సహించాలని కూడా కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డి కుమార్తెకు టికెట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఆ ఇంట్లో పిల్లల చదువులకు ప్రోత్సాహం అందించాలని కూడా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులతో బాధపడే వారిని.. కొంత మొత్తం అప్పులతో ఉన్నారని.. వాటి బాధ్యతలను సైతం తామే చూస్తామని కేసీఆర్ ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామానికి వెళ్లి ఆ కుటుంబానికి భరోసా ఇవ్వాలని కెసిఆర్ భావించడం నిజంగా గొప్ప విషయమే.

## అసెంబ్లీకి జగన్?!

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ తరుణంలో జగన్ సైతం తన వ్యూహాన్ని మార్చుతున్నారు. అందులో భాగంగానే అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**17 నుంచి సమావేశాలు..:** ఈనెల 17 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఇప్పటివరకు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదు జగన్మోహన్ రెడ్డి. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే కానీ సభకు హాజరయ్యేది లేదు అంటూ ఆయన గైర్హాజరవుతూ వచ్చారు. అయితే నిబంధనల ప్రకారం ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదు అని అసెంబ్లీ స్పీకర్ తేల్చి చెప్పారు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే సభకు హాజర విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతూ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు వరుసగా సమావేశాలకు హాజరు కాకుంటే అనర్హత వేటుపడుతుందన్న కామెంట్స్ కూడా వచ్చాయి. అయితే గవర్నర్ ప్రసంగాల సమయంలో సభకు హాజరై తర్వాత గైర్హాజరవుతున్నారు వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ తాజాగా ప్రారంభం ఉన్న వర్షాకాల అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరయ్యేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**కీలక బిల్లులు..:** ఈసారి సభలో కీలక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని చూస్తోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా బీసీ రక్షణ చట్టం బిల్లును ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలోనే జగన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. బీసీల విషయంలో తమ ప్రభుత్వం చేసిన న్యాయం మరో ప్రభుత్వం చేయలేదు అని జగన్మోహన్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. పైగా ఇటీవల రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. వాటన్నింటినీ సభకు వెళ్లి నిలదీయాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు, సాయి కృష్ణ లాకప్ డెత్, రైతు సమస్యలు, ఎన్నికల హామీలు, సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి పై సభలో చర్చించేందుకు జగన్ సిద్ధపడుతున్నట్లు సమాచారం. సభలో ఎక్కువ సమయం మాట్లాడేందుకు కోరి.. ప్రభుత్వం నుంచి ఎదురుదాడి మొదలైన మరుక్షణం నిరసన తెలుపుతూ బయటకు రావాలన్నది జగన్ ఆలోచనగా తెలుస్తోంది.

**సీనియర్ల అభిప్రాయం కూడా అదే..:** అసెంబ్లీ సమావేశాలకు హాజరు విషయంలో సీనియర్ నేతల అభిప్రాయాన్ని కోరుతూ జగన్మోహన్ రెడ్డి ఒక సమావేశాన్ని నిర్వహించారు. అయితే మెజారిటీ నేతలు మాత్రం సభకు వెళితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో సభకు వెళితే కానీ ప్రజామోదం దక్కదు అన్న వారు కూడా ఉన్నారు. సభకు వెళ్లి మాట్లాడేందుకు అవకాశం కోరాలని.. కూటమి ఎమ్మెల్యేల నుంచి ఎదురుదాడి వస్తుందని.. అప్పుడు తట్టుకొని నిలబడితే ప్రజల్లో సానుభూతి లభిస్తుంది అన్నది సీనియర్ల మాట. శాసనసభకు వెళ్లడం లేదన్న విమర్శలకు చెక్ పెట్టినట్టు అవుతుందని ఎక్కువ మంది అభిప్రాయపడినట్లు సమాచారం. దీంతో సభకు వెళ్లేందుకు జగన్ సిద్ధపడినట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్-2026'

# గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్: డిసెంబర్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్-2026' గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అయ్యేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ÷బిరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో



గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్?2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారం అత్యంత అవసరమని అన్నారు. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధికి గ్లోబల్ సమ్మిట్ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ÷లంగాణను అభివృద్ధి, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవన సముదాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రహదారులు, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను సకాలంలో సిద్ధం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ÷ూష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను విస్తరించడం, ఉపాధి కల్పనను పెంపొందించడం, డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం వంటి అంశాలపై సమావేశంలో అధికారులు విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## కొరియర్ బాయ్‌గా వచ్చి మహిళ మెల్లో గొలుసు చోరీ

### సిసి ఫుటేజి ఆధారంగా దొంగను పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,ఆగస్ట్5: మియాపూర్ పరిధిలో కొరియర్ బాయ్‌గా నటిస్తూ ఇంట్లోకి ప్రవేశించిన ఓ యువకుడు మహిళపై పెప్పర్ స్ప్రే చల్లి బంగారు మంగళసూత్రాన్ని అపహరించిన ఘటన కలకలం రేపింది. సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కొరియర్ డెలివరీ పేరుతో వచ్చిన నిందితుడు.. మహిళ ముఖంపై పెప్పర్ స్ప్రే చల్లి ఆమె మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలి భర్త మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన మియాపూర్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, బంగారు మంగళసూత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితుడు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన షేక్ ఖాజా అర్షద్ (20)గా గుర్తించారు. నిందితుడిపై గతంలో ఏపీలోని కనిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు క్రిమినల్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

**అధికారంలో ఉంటే పెసరం మాటలు..రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి.**




త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉదయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ

# ఉదయనిధి బరితెగింపు విమర్శలు !

మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉదయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళ్లు రాకపోయినా పర్లేదు అక్కడ నీళ్లు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచా రని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్టి స్టోరీ చెప్పడం తగదని వ్యాఖ్యానించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ తమిళనాడు అంతటికీ తెలుసంటూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉదయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేదు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టుకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

# తృప్తి లేని జీవనం... దారితీసేది మోసం వైపే

**మానవ జీవితం చిత్రమైనది. ఇందులో ఎన్నో బలహీనతలు, ఆవేశకావేషాలు కలగలిసి ఉంటాయి. కోపం, అసూయ, అహంకారం, మోహం వంటి దుర్గుణాలు మనిషిని నిత్యం పతనం వైపు లాగుతూనే ఉంటాయి. అయితే, వీటన్నింటికంటే అత్యంత ప్రమాదకరమైనది, నేటి సమాజంలో క్యాన్సర్ లాగా విస్తరిస్తున్నది ఒక్కటే అదే దురాశ .**



చరిత్ర పుటలను తిరగేసినా, నిత్యం మన కళ్లముందు జరుగుతున్న వర్తమాన సంఘటనలను పరిశీలించినా, ప్రతి కుంభకోణం వెనుక, ప్రతి నెత్తుటి కథ వెనుక ఈ అత్యాశ అనే విషబీజం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో దురాశే ప్రతి మోసానికి మూల కారణమా? అనే ప్రశ్నపై పత్రికా రంగ కోణంలో లోతైన విశ్లేషణ అత్యంత ఆవశ్యకంగా మారింది.సాధారణ పరిభాషలో చెప్పాలంటే, పరిమితి దాటిన కోరికే దురాశ. మనిషి జీవనానికి కావలసినది చాలా తక్కువే అయినప్పటికీ, అతని మనస్సు మాత్రం అపరిమితమైన సంపదను, సుఖాలను ఆశిస్తుంది. ఆకలి తీరిన తర్వాత కూడా ఇంకా తినాలనే తాపత్రయం, అవసరానికి మించి అక్రమంగా సంపాదించాలనే తపన, తోటివారికంటే ఎక్కువ హోదాలో ఉండాలనే ఆరాటం ఇవన్నీ దురాశ రూపాంతరాలే. కోరిక అనేది మానవ వికాసానికి సహజమైన ప్రేరణే అయినప్పటికీ, అది విచక్షణ రహితంగా హద్దులు దాటినప్పుడు వినాశనానికి నాంది పలుకుతుంది.నేటి సమాజంలో రోజుకో రకమైన మోసం వెలుగులోకి వస్తోంది. వీటన్నింటి మూలాలను త్రవ్వి తీస్తే దురాశే ప్రధాన కారణమని తేలుతుంది. ఆర్థిక మోసాలు, అక్రమ చిట్‌ఫండ్ కుంభకోణాలు, డిజిటల్ పాంజీ స్కీములు వంటి వాటిలో ప్రజలు లక్షల రూపాయలు పోగొట్టుకోవడానికి ప్రధాన కారణం రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావచ్చు అనే అత్యాశే. బాధితుల దురాశను ఆసరాగా చేసుకుని మోసగాళ్లు తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇక్కడ ఇరువైపులా దురాశే మూలసూత్రంగా పనిచేస్తోంది.ఇక రాజకీయ రంగంలో లంచగొండితనం, కుంభకోణాల వెనుక అధికారం, నిధులపై ఉన్న అపరిమిత వ్యామోహమే కారణమని వేరే చెప్పనక్కర్లేదు. వ్యాపార ప్రపంచంలో నాణ్యత లేని వస్తువుల విక్రయం, నిత్యావసరాలలో కల్తీల పర్వం, పన్ను ఎగవేతలు - వీటన్నింటి వెనుక త్వరితగతిన అధిక లాభాలు గడించాలనే దురాశ దాగి ఉంది. ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిన సైబర్ నేరాలు, నకిలీ పెట్టుబడి ఆఫర్లు, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌ల మోసాలు కూడా తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం అనే మనుషుల బలహీనతపైనే దెబ్బకొడుతున్నాయి.మన పౌరాణిక ఇతిహాసాలు కూడా దురాశ కలిగించే తీవ్ర పరిణామాలను ఎలుగెత్తి చాటాయి. మహాభారతంలో దుర్యోధనుడి రాజ్యకాంక్ష, సంపదపై అతనికి ఉన్న అపరిమిత మోహమే సమస్త కురువంశ వినాశనానికి, కురుక్షేత్ర మహాయుద్ధానికి దారితీసింది. రామాయణంలో మంథర దురాశతో కైకేయి మనసును విషపూరితం చేయడం వల్లే రాముడి వనవాసం సంభవించింది. వ్యక్తిని, కుటుంబాన్ని, చివరికి రాష్ట్రాన్ని కూడా దురాశ ఏ విధంగా దహించివేస్తుందో ఈ కథలు మనకు స్పష్టమైన హెచ్చరికను అందిస్తాయి.

మానసిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, దురాశ అనేది మెదడులోని డోపమైన్ అనే రసాయన ప్రభావంతో ముడిపడి ఉంటుంది. ఏదైనా లాభం లేదా ప్రతిఫలం లభించినప్పుడు మెదడు తాత్కాలిక సంతోషాన్ని పొందుతుంది. ఆ సంతోషాన్ని పదేపదే అనుభవించడం కోసం మనిషి మరింత లాభం వైపు అడుగులు వేస్తాడు. ఈ బలహీనతనే నేరస్థులు తమ అస్త్రంగా మలచుకుంటారు. ఉచితంగా వస్తుంది, రెట్టింపు రాబడి అనే ఆకర్షణీయమైన ప్రకటనలతో మనుషుల దురాశను రెచ్చగొట్టి నిలువునా ముంచుతున్నారు.అయితే సమాజంలో జరిగే ప్రతి మోసానికి దురాశ ఒక్కటే కారణమని విశ్లేషించడం సరికాదు. బాధితుల అమాయకత్వం, అవగాహనా రాహిత్యం, నమ్మకాన్ని దుర్వినియోగం చేయడం, సామాజిక ఒత్తిళ్లు కూడా దోహదపడతాయి. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, నిస్సహాయత మనుషులను తప్పుడు మార్గాల వైపు నడిపిస్తాయి. కానీ, ఈ కారణాలన్నింటినీ లోతుగా విశ్లేషిస్తే, వాటి అంతర్లీనంగా ఏదో ఒక రూపంలో అత్యాశ ప్రభావం కనిపిస్తుంది. కాబట్టి దురాశను ప్రధాన కారణంగా పరిగణించవచ్చు తప్ప ఏకైక కారణం అని చెప్పలేము.ఈ రుగ్మత నుంచి సమాజాన్ని రక్షించాలంటే వ్యక్తిగత, సామాజిక స్థాయిలో మార్పు రావాలి. సంపద కంటే అంతర్గత ప్రశాంతత, నేర్చుకున్న సంతృప్తి భావమే గొప్పవని గుర్తించాలి. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించాలి. విద్యాసంస్థల్లో పాఠ్యాంశాలతో పాటు నైతిక విద్యకు పీఠం వేయాలి. చట్టాలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజల్లో ఆర్థిక విచక్షణను పెంచాలి. అతి ఆశ గతి చెడగొడుతుంది అనే నానుడిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.మొత్తానికి, మానవ సమాజంలో జరుగుతున్న మెజారిటీ మోసాలకు, కుంభకోణాలకు దురాశే మూలకారణమని స్పష్టమవుతోంది. మనిషి తన పరిధిని మించి ఆశించినప్పుడు మోసపోవడానికి లేదా ఇతరులను మోసం చేయడానికి సిద్ధపడతాడు. ఉన్నంతలో తృప్తి చెందడమే నిజమైన సమతుల్య జీవనానికి మార్గం. అప్పుడే సమాజం ఈ మోసపూరిత వలల నుంచి విముక్తి పొంది నిలకడైన ప్రశాంతతను సాధించగలుగుతుంది.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి




**విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05: మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్‌లోని మైత్రి మైదానంలో నషా ముక్తి భారత్ అభియాన్ మరియు బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల, కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తని, వారిని మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, సమాజం అందరి బాధ్యత అని అన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి విద్యాసంస్థను డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# రైతు భాంధవుడు బోడేపూడి వర్ధంతి సభలో వక్తలు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మాజీ ఎమ్మెల్యే సిపిఎం శాసనసభ పక్ష నేత కామ్రేడ్ బోడెపూడి వెంకటేశ్వరావు 29 వర్ధంతి సభ స్థానిక సిపిఎం ఆఫీస్ నందు జరిగింది. ఈ సభకు బివికె ట్రస్టు జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తూ బివికె ట్రస్టు తరుపున చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు బోడెపూడి ట్రస్ట్ పేరుతో పేద పిల్లలకు హాస్టల్, నెల నెలా ఉచిత వైద్య శిబిరం, ఉచిత టైలరింగ్ సెంటర్, కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్న విషయాలు వివరించారు ముఖ్య వక్తలుగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరావు మాట్లాడుతూ కామ్రేడ్ బోడెపూడి రైతు నేతగా రైతు సమస్యలపై నిరంతర అసెంబ్లీలో తన గళం వినిపించాడని అందరికీ ఆజాత శత్రువు అని తర తరాలు చెప్పుకోదగ్గ నాయకుడని, ప్రజా ప్రతినిధిగా తనకు తానే సాటిగా ఉన్నాడని పాలేరు నుండి శాసన సభ పక్ష నాయకుడిగా ఎదిగిన తీరు, అందరినీ బాబు అంటూ పలకరించే తీరు తనకున్న ఆభరణాలు అనీ చెప్పారు పార్టీలో సాధారణ కార్యకర్త నుండి జిల్లా కార్యదర్శిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శం అని అన్నారు.104 గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత నీరు అందించిన ఘనత దానికి బోడేపూడి సుజల స్రవంతి అని పేరు పెట్టడం ఈనాడు కొంత మంది దానిని తొలిగించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నాడనీ అది ఎవ్వరు తొలిగించలేరని వారి నాయకత్వంలో పని చేసినందుకు గర్వంగా ఉన్నదని తెలిపారు.ఇంకా ఈ సభలో ఈ సభలో యర్రా శ్రీనివాసరావు, మల్లెంపాటి వీరభద్రం, బండి పద్మ,మెరుగు సత్యనారాయణ, కె దేవేంద్ర, పి ఝాన్సీకుమారి, పి ప్రమీల, బండారు రమేష్, నందిపాటి మనోహర్, వాసిరెడ్డి దయానంద్ మరియు బివికె ట్రస్టు సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా వక్తలను బివికె సెంటర్ కార్యదర్శి ఎస్ కె అఫ్జల్ వేదిక మీదకు ఆహ్వానించారు. తొలుత బోడేపూడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రజానాట్యమండలి కార్యదర్శి వి సదానంద్ టీమ్ బోడెపూడి పాటలు పాడి అలరించారు.




# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తుల ఫిర్యాదు

## నివేదిక ఇవ్వాలని అధికారులకు ఎమ్మెల్యే సూచన..

## అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిసినా...

## అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు ఎందుకు చేయడం లేదు..?

## నోటీసులకే పరిమితమా మండల అధికారుల చర్యలు..?

**నల్లగొండ నిఘా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):**

**మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో, అనుమతులు లేకుండా కోళ్ల ఫారాల నిర్మాణాలు జరుగుతున్నాయనే, ఆరోపణలు రోజురోజుకూ మరింత తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. గ్రామపంచాయతీ అనుమతి లేదని అధికారిక రికార్డులు చెబుతుండగా, నిర్మాణాలు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుండడం, గ్రామస్థుల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది.**

ఇప్పటికే ఈ అంశంపై గ్రామస్తులు పలుమార్లు గ్రామ పంచాయతీ, మండల, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో, తాజాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు.

గ్రామస్థులు సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం. గ్రామంలో వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా విచారణ జరిపి, చట్టవిరుద్ధ నిర్మాణాలు జరుగుతున్నట్లయితే, తగిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో గ్రామస్థుల్లో సమస్య పరిష్కారంపై కొత్త ఆశలు నెలకొన్నాయి.

### అనుమతులు లేవని అధికారులే చెబుతున్నారు... మరి నిర్మాణాలు ఎలా..?

కోళ్ల ఫారానికి గ్రామపంచాయతీ నిర్మాణ అనుమతి ఇవ్వలేదని, మండల అభివృద్ధి కార్యాలయం అధికారులు లిఖితపూర్వకంగా తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లోని సెక్షన్ 113, 114తో పాటు సంబంధిత నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా అనుమతులు లేవని రికార్డులు చెబుతున్నప్పటికీ, నిర్మాణాలు మాత్రం రోజురోజుకూ వేగంగా కొనసాగుతుండడమే, ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఒకవైపు చట్టవిరుద్ధమని గుర్తించి నోటీసులు జారీ చేస్తూ, మరోవైపు పనులు నిరంతరాయంగా సాగడానికి అవకాశం ఎలా, కలుగుతోందనే సందేహాలను గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు.

### ఎంపీవో ఎందుకు మౌనం పాటిస్తున్నారు..?

ఈ వ్యవహారంలో మండల పంచాయతీ అధికారి పాత్రపై కూడా గ్రామస్థులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గ్రామంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిసిన తర్వాత కూడా, మండలంలోని ఎంపీవో క్షేత్రస్థాయిలో పరిశీలన ఎందుకు చేయలేదని వారు ప్రశ్నిస్తున్నారు. నోటీసులు జారీ చేయడం వరకే అధికారుల బాధ్యత ముగిసిపోయిందా? లేక నోటీసుల తర్వాత నిర్మాణాలు ఆగాయా లేదా అన్నది పరిశీలించే బాధ్యత లేదా? అని స్థానికులు నిలదీస్తున్నారు. గత కొన్ని వారాలుగా భారీ సంఖ్యలో కార్మికులతో నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా వెళ్లి పనులను నిలిపివేసిన దాఖలాలు కనిపించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకపోతే, ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఉన్న కోళ్ల ఫారం వల్ల దుర్వాసన, ఈగలు, దోమలు, ఇతర క్రిమికీటకాల సమస్యలు తీవ్రంగా పెరిగాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. అదే ప్రాంతంలో మరిన్ని షెడ్లు, గోదాములు, కార్మికుల నివాస గదులు నిర్మిస్తే, భవిష్యత్తులో గ్రామ ప్రజారోగ్యంపై మరింత ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి చేరడంతో, అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందనే అంశం ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించి, అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగి ఉంటే వాటిని నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారా? లేక మరోసారి ఈ వ్యవహారం కేవలం నోటీసులకే పరిమితమవుతుందా? అన్న ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి.



## జన్మదిన వేడుకలను కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో జరుపుకున్న రమేష్ గుప్తా

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 5:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నర్సంపేటకు చెందిన రమేష్ గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం అనాథ పిల్లల పాఠశాలలో ఉదయపు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది చిన్నారులకు అల్పాహారం అందజేశారు. చిన్నారులు ఆనందంగా అల్పాహారం స్వీకరించి, తమ గురించి ఆలోచించి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన రమేష్ గుప్తా కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్, సమితి పదాధికారులు, సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం రమేష్ గుప్తా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, సమాజ సేవలో ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

## పి.ఆర్.సి ఎక్కడ..? డి.ఏలు ఎప్పుడు..?

### ప్రభుత్వ తీరుపై ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

### సమస్యలు పరిష్కరించకుంటే 'చలో అసెంబ్లీ' హెచ్చరిక



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05(క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తోందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) తీవ్ర స్థాయిలో మండిపడింది. వెంటనే పి.ఆర్.సి ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న ఆరు డి.ఏలను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి, సెప్టెంబరులో వేలాది మంది ఉపాధ్యాయులతో 'చలో అసెంబ్లీ' నిర్వహిస్తామని హెచ్చరించింది. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మాట్లాడుతూ, విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచే నిర్ణయాలతో ముందుకు సాగుతోందని విమర్శించారు. విద్యారంగానికి 15 శాతం నిధుల కేటాయింపు హామీ అమలు కాలేదని, జీఓ-25తో ప్రాథమిక విద్యను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు నియమించాలని, కొత్త జిల్లాలకు డీఈఓలు, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15లోపు బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలని, టెట్‌లో సర్వీస్ వెయిటేజ్, స్పెషల్ టెట్, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు, జీఓ-317 బాధితులకు న్యాయం, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు, హెల్త్ కార్డుల పూర్తి అమలు వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

**"ఆందోళనల షెడ్యూల్ సిద్ధం"**

ఆగస్టు 7 నుంచి నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ఆగస్టు 12--13 మండల కేంద్రాల్లో ఆందోళనలు, ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న హైదరాబాద్‌లో మహాధర్నా, అయినా ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబరులో 'చలో అసెంబ్లీ' నిర్వహిస్తామని యూఎస్పీసీ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటచారి, గుండాల మండల అధ్యక్షులు కోళ్లపూడి రాజ్‌కుమార్ పాల్, ఉపాధ్యక్షులు పులకరం వెంకటేష్, బీరం వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బడంగ్పేట్ డివిజన్ వెంకటాద్రి నివాస్ కాలనిలో గల పోచమ్మ, మైసమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బంగారి అశోక్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘర్షణ

### లేబర్ల మధ్య వాగ్వాదం.. గొంతుపై పదునైన ఆయుధంతో దాడి


### తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రికి తరలింపు

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రాజేంద్రనగర్ పోలీసులు



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కలీజాఖాన్ దర్గా ప్రాంతంలో లేబర్ల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. నలుగురు కూలీల మధ్య ప్రారంభమైన వాగ్వాదం క్రమంగా హింసాత్మకంగా మారడంతో ఒక వ్యక్తి పదునైన ఆయుధంతో మరో లేబర్ గొంతుపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం స్థానికంగా నివసిస్తూ కూలీ పనులు చేసుకునే నలుగురు లేబర్ల మధ్య మొదట స్వల్ప వివాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరగడంతో వాగ్వాదం ఘర్షణగా మారింది. ఈ క్రమంలో ఒక వ్యక్తి ఆగ్రహంతో పదునైన ఆయుధాన్ని ఉపయోగించి మరో వ్యక్తి గొంతుపై దాడి చేసినట్లు తెలుస్తోంది. దాడిలో బాధితుడు తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో కుప్పకూలాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఘటన అనంతరం నిందితుడు పరారైనట్లు తెలిసింది. అతడిని గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. వ్యక్తిగత విభేదాల కారణంగానే ఈ దాడి జరిగిందా, లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి, ఘర్షణకు దారితీసిన అసలు కారణాలు, నిందితుడి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. పోలీసులు స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తూ ఘటనకు సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తున్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

## కామ్రేడ్ రాసాల వెంకటేశం స్తూపావిష్కరణ బహిరంగ సభను

# జయప్రదం చేయండి- సిపిఎం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05(క్రైమ్ మిర్రర్):** పేదల పక్షాన పోరాడిన సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆగస్టు ఆరవ తేదీన బసవపురంలో నిర్వహించే స్థూపావిష్కరణ కార్యక్రమాన్ని బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య లు కోరారు. మంగళవారం రాత్రి ఆవిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ రాశాల వెంకటేశం సిపిఎం పార్టీలో సీనియర్ నాయకుడిగా గ్రామ సర్పంచ్ గా, రైతు సంఘం డివిజన్ కార్యదర్శిగా పనిచేసే ఎన్నో ఉద్యమాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యంగా బస్వాపురం రిజర్వాయర్ భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని, భూములు కోల్పోయిన వారికి మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు పునరావసం కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ దక్కాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ధర్నాలు రాస్తారోకాలు నిర్వహించినట్లు తెలిపారు. పేదలకు ఇంట్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ భూమి సీలింగ్ భూములు పై పోరాటాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని, సాగునీరు ఎరువులు విత్తనాలు కరెంటు సమస్యలపై రైతుల పక్షాన పోరాటం చేశారని, ఐకెపి మార్కెట్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం మద్దతు ధర సకాలంలో ఇవ్వాలని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేనున్నానని ఆ కుటుంబానికి అండగా ఉండి తగాదులు లేకుండా చేసిన ప్రజా నాయకుడు కామ్రేడ్ వెంకటేష్ అని అన్నారు. బస్వాపురం సర్పంచ్ గా అన్ని వార్డులో సిసి రోడ్లు,మురికి కాలువలు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి గ్రామ సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, ఆయన మన నుండి భౌతికంగా దూరమై సంవత్సరం కావస్తున్న ఆయన పోరాటాలు ఆశయాల కోసం గురువారం గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇస్తూపు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం డి జహంగీర్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు మద్దె పురం బాల నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, సహాయ కార్యదర్శి రసాల దేవేందర్, సిపిఎం నాయకులు నరాల చంద్రయ్య, ముదిగొండ కృష్ణ, ఉడుత వెంకటేష్, మచ్చ శ్రీశైలం లు పాల్గొన్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సత్యం ,ప్రముకులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన మునుగోడు కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ సౌజన్య కుమార్తె కుమారుడు వైష్ణవి క్రితిక,అభిరామ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్నా కైలాశ్ నేత వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## గుండాల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్‌హెచ్ఓ

### బాధ్యతలు స్వీకరించిన వి. సైదులు..

### ప్రజలకు మెరుగైన పోలీసు సేవలే లక్ష్యమని వెల్లడి




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (క్రైమ్ మిర్రర్ ):** గుండాల పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా వి. సైదులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన బదిలీపై గుండాలకు వచ్చారు.ఐ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా, వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పోలీసు--ప్రజల మధ్య సత్సంబంధాలే సమర్థవంతమైన పోలీసింగ్‌కు బలమని, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఎస్‌హెచ్‌ఓ వి. సైదులును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు బలం : సర్పంచ్ రామలింగయ్య



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని కోరటికల్ గ్రామపంచాయతీ పరిధిలోని 1.2.3.అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య పాల్గొని మాట్లాడారు..శిశువులకు తల్లిపాలు అమృతం లాంటివి పుట్టిన బిడ్డకు రెండేళ్ల వరకు తల్లిపాలు తాగించాలని దీనివల్ల మానసిక శారీరక వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, ఉప వైద్యాధికారి అయేషా,విజయ సిహెచ్ పద్మ అంగన్వాడి టీచర్లు నాగలక్ష్మి సుజాత యాదమ్మ,ఆశా కార్యకర్తలు రాణి యాదమ్మ సుజాత తల్లులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకునే పంటలను వేయాలని రైతులకు చెప్పాలని ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు అవగాహన కలిపించిన వ్యవసాయ అధికారులు

**ఆత్మకూరు(ఎం),క్రైమ్ మిర్రర్,ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామంలో ఎల్ నినో ప్రభావం వలన ప్రత్యామ్నాయ పంటల పైన మరియు మెట్ట ఆరు తడి పంటలు అనగా కంది పెసర ఆముదం జొన్నలు సజ్జలు కూరగాయలు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాల్సిందిగా ఆత్మకూరు(ఎం)ట్రాక్టర్ యజమానులకు వారు కిరాయికి దున్నే ప్రతి రైతులకు మీ పరంగా చెప్పాలని వారికి అవగాహన ఇవ్వాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)ట్రాక్టర్ యూనియన్ సభ్యులు116 మంది , రైతులు పాల్గొనడం జరిగింది.



## అంగన్వాడీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ మంజుల




**ఆత్మకూరు(ఎం),క్రైమ్ మిర్రర్, ఆగస్టు 05/:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామం బుధవారం రోజు స్థానిక సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వైద్యులు, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు మరియు అంగన్వాడీ టీచర్, ఆయా,బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వ్యాపార, పెట్టుబడి మోసాలపై చైతన్యపురి పోలీసుల సైబర్ అవగాహన కార్యక్రమాలు




క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్,ఆగస్టు 5:మాల్కజ్గిరి పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు, లిసైబర్ జాగ్రూకత దివస్‌లి కార్యక్రమాల్లో భాగంగా చైతన్యపురి పోలీసులు బుధవారం ప్రజల్లో వ్యాపార మరియు పెట్టుబడి మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైతన్యపురి ఎస్ హెచ్ ఓ సైదులు ఆధ్వర్యంలో టెలిఫోన్ కాలనీ పార్క్‌లో మార్నింగ్ వాకర్స్‌కు, లక్ష్మీ నగర్‌లోని నానో కాలేజీ విద్యార్థులకు, అలాగే కొత్తపేట సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించి ప్రజలకు వివరించారు. అనంతరం పాల్గొన్న వారందరితో లి"ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్"లి ప్రతిజ్ఞ చేయించారు. వ్యాపార, పెట్టుబడి మోసాలకు సంబంధించిన అవగాహన వీడియోను ప్రదర్శించి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సందేహాస్పద ఆన్‌లైన్ పెట్టుబడి పథకాలు, అధిక లాభాల పేరుతో వచ్చే ఆఫర్లు, తెలియని వ్యక్తుల ఆర్థిక సూచనలను నమ్మవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే లి1930లి హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సిసి రోడ్ పనులకు శంకుస్థాపన



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) గ్రేటర్ హైదరాబాద్ పరిధి బడంగ్పేట్ సర్కిల్ 57వ డివిజన్ నాదర్గుల్ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్, కాలనీ పాలకవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతీ రవికాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రమేష్ గౌడ్, రామిడి దిలీప్ రెడ్డి, వినోద్ నాయక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అర్హులైన చేనేత కార్మికులకు జియో ట్యాగ్ వెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

### పల్లెర్ల చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం



**ఆత్మకూరు(ఎం),క్రైమ్ మిర్రర్, ఆగస్టు05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని పల్లెర్ల చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం మాట్లాడుతూ అర్హులైన చేనేత కార్మికులకు జియో ట్యాగ్ వెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . చేనేత కార్మికులకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండాలని కోరారు . చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపారు . నూతనంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు .

## లష్కర్ ఉజ్జయిని మహాంకాళి దేవాలయంలో కురుమల బోనాల పూజలు



గండిపేట(క్రైం మిర్రర్): లష్కర్ సికింద్రాబాద్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన ఉజ్జయిని మహాంకాళి దేవాలయంలో ఘనంగా కురుమల పూజలు నిర్వహించారు. భోలక్పూర్ బీరప్ప గుడి నుంచి మల్లన్న గుడి, బన్సిలాల్‌పేట్ సుభాష్ రోడ్, కురుమ బస్తీ, పెద్దమ్మ గుడి ఇలా స్థానిక ప్రాంతాలన్ని జై మహంకాళి నామస్మరణతో మారుమ్రోగాయి. కురుమలు వందల సంవత్సరాలుగా మహాంకాళికి బోనాలు చేయడం వారి సాంప్రదాయమని తెలిపారు. కురుమల కులదైవాలైన అక్క మహాంకాళి, బీరప్ప, మల్లన్న దైవాలకు రాష్ట్రవ్యాప్తంగా బోనాలు చేస్తుంటామని గుర్తు చేశారు. సికింద్రాబాద్‌లో కురుమలు వారి పూర్వ వైభవం తలిపించేలా బోనాల పండుగ జరిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల కార్పొరేషన్ చైర్మన్ సరితతిరుపతయ్య, బీజేపీ సీనియర్ నాయకులు చీర సత్యనారాయణ, మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు సోనాలిసునీల్‌కురుమ, మధారం కష్ణ, హెచ్‌పికెస్ అధ్యక్షులు కొల్లంపల్లి శ్రీనివాస్, హెచ్‌పికెఎస్ వ్యవస్థాపకులు, హైదరాబాద్ పాలమూరు జంటనగరాల అధ్యక్షులు, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్, నటరాజ్, కొంగల పాండు, పన్నడి రమేష్, సునీల్, జాట్రామ్ శ్రీను, ఉప్పల్ శ్రీను, వేణుగోపాల్, రిషి, దినేష్, శివ,కురుమ కులస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి మాజీ ఉద్యోగస్తుల ప్లాట్లు కబ్జా..?

- రామేశ్వరం బండ, ఇంద్రేశం మున్సిపాలిటీలో కబ్జా కలకలం
- 1985లో కొనుగోలు చేసిన ప్లాట్లపై వివాదం పై కమిషనర్‌కు బాధితుల వినతి
- 40 ఏళ్ల క్రితం చెమటోడ్చి కొన్న ప్లాట్లలోకి ఇప్పుడు మమ్మల్ని అడుగుపెట్టనివ్వడం లేదంటున్న బాధితులు
- ప్లాట్ల చుట్టూ ఫెన్సింగ్ వేసి, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి యజమానులనే అడ్డుకుంటున్నారని వ్యాఖ్య
- ప్రజావాణిలో 9 సార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్న బాధితులు
- 1985లో 350 గజాల ప్లాట్లు కొనుగోలు చేశామన్న బాధితులు
- ఇప్పుడు 200 గజాల ప్లాట్లుగా మళ్లీ లేఅవుట్ చేసి విక్రయిస్తున్నారని ఆరోపణ
- కోర్టును ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదన్న భాదితులు
- ప్రభుత్వం జోక్యం చేసుకుని మా ప్లాట్లు మాకు ఇప్పించాలని విజ్ఞప్తి












పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్: ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరబండ గ్రామం సర్వే నంబర్లు 183, 184, 221లో ఉన్న ప్లాట్లపై ఆక్రమణలు, నిర్మాణ అనుమతుల మంజూరుపై వివాదం నెలకొంది. 1985లో ప్లాట్లు కొనుగోలు చేసినట్లు చెబుతున్న సింగరేణి మాజీ ఉద్యోగస్తులు, తమ స్థలాలను కొందరు అక్రమంగా ఆక్రమించి, నకిలీ ప్లాట్ నంబర్లతో నిర్మాణ అనుమతులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, ఎల్‌ఆర్‌ఎస్ అనుమతులు, లేఅవుట్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని, ఇప్పటికే పోలీస్ స్టేషన్, జిల్లా కలెక్టర్ ప్రజావాణి, జిల్లా ఎస్పీ, హెచ్‌ఎండీఏ, డీఆర్‌వో తదితర అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలోనే తొమ్మిది సార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం లభించలేదని వాపోయారు. సర్వే నంబర్ 221లో తమ ప్లాట్ల వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, ఫెన్సింగ్ వేసి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. హద్దురాళ్లను తొలగించారని కూడా పేర్కొన్నారు. 2018లో అప్పటి పంచాయతీ, అనంతరం 2020లో రామేశ్వరబండ పంచాయతీ నుంచి నిర్మాణ అనుమతులు, ఎక్స్‌టెన్షన్ పొందినట్లు తెలిపారు. మంగళవారం అదనపు జిల్లా కలెక్టర్ పాండును కలిసి తమ సమస్య వివరించినట్లు బాధితులు తెలిపారు. తమ ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, వివాదాస్పద ప్లాట్లకు ఎలాంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని తమ హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులను బాధితులు కోరారు.



## రూ.100 కోట్లతో సంగారెడ్డిలో 83 కి.మీ. రోడ్ల అభివృద్ధి

### మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి-నిర్మల

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05:** సంగారెడ్డి నియోజకవర్గంలో రూ.100 కోట్ల వ్యయంతో 83 కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు. ఇందులో 29 కి.మీ. ఆర్‌అండ్‌బీ రోడ్లు, 54 కి.మీ. పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జగ్గారెడ్డి, త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత పదేళ్లలో దెబ్బతిన్న రోడ్లకు సరైన మరమ్మతులు చేయలేదని విమర్శించారు. జాతీయ రహదారులతో పాటు గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలను అనుసంధానించే ప్రధాన రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్ బిల్లుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు.

## గతంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నారాయణపురం మండలానికి హామీ ఇచ్చిన క్రీడ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు



**సంస్థాన్ నారాయణపురం,ఆగష్టు 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలశీలో మండల యువత కోసం క్రీడా మైదానం ఏర్పాటు చేస్తానని గతంలో మాట ఇచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హామీ మేరకు బుధవారం కంకణాలగూడెంలో 164 సర్వే నెంబర్ లో క్రీడ స్థలాన్ని సర్వే చేస్తున్న అధికారులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, విలేకర్ సింగం కృష్ణ, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కార్యదర్శి కొండ నవీన్ గౌడ్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి,సహాయ కార్యదర్శి రేవనపల్లి గోపాల్, బద్దుల యాదగిరి యాదవ్, నారాయణపురం కారోబర్ పున్నం యాదగిరి, పానుగోతు గోపీనాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వమే ముద్దు

### అంగన్వాడీలో తన కూతురిని చేర్పించిన సర్పంచ్ జైపాల్ నాయక్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05:** ప్రభుత్వ విద్యపై విశ్వాసాన్ని చాటుతూ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, బొమ్మారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ తన కుమార్తె జాదావత్ మోక్ష నాయక్‌ను సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-2లోని ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం, గుడ్లు, ఆటల ద్వారా అభ్యాసం, వర్క్‌బుక్స్‌తో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నందున ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ అంగన్వాడీలు, పాఠశాలల్లో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

## కొరియర్ పేరుతో వచ్చి చైన్ స్నాచింగ్..

### నిందితుడు అరెస్ట్.....

మియాపూర్ క్రైమ్ మిర్రర్ : కొరియర్ డెలివరీ ఏజెంట్‌గా నటించి ఒంటరిగా ఉన్న మహిళపై పెప్పర్ స్ప్రే చల్లి 4 తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కొన్న నిందితుడిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టినా షేక్ ఖాజా అర్షద్ (20) ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన విద్యార్థి. జూలై 31న ఫిర్యాదుదారు బి. ఆదినారాయణ భార్య ఇంట్లో ఒంటరిగా ఉండగా, ఆయుర్వేద మందుల కొరియర్ తీసుకొచ్చానని చెప్పి ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు ఆమె ముఖంపై పెప్పర్ స్ప్రే చల్లి సుమారు 4 తులాల బంగారు మంగళసూత్రాన్ని బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని ఏపీలోని కనిగిరిలో అదుపులోకి తీసుకుని, అతను చూపిన చోటు నుంచి దొంగిలించిన బంగారు మంగళసూత్రంతో పాటు నేరానికి ఉపయోగించిన ఆయుర్వేద మందుల ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు.




## రోడ్డు బాగు చేయండి సార్...

### ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు..!

### బృందావన్ కాలనీ రహదారి దుస్థితిపై కాలనీవాసుల ఆందోళన



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05:** సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డు బృందావన్ కాలనీ ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదాలకు నిలయంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కురిసినప్పుడల్లా రోడ్డంతా నీటితో నిండిపోవడంతో గుంతలు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల భారీ లోడుతో వెళ్తున్న ఓ వాహనం రోడ్డులో కూరుకుపోవడంతో జేసీబీ సాయంతో బయటకు తీయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని విమర్శించారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే బృందావన్ కాలనీ రహదారిని శాశ్వతంగా అభివృద్ధి చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు గోపాల్, గోపాల్ రెడ్డి, కోశాధికారి నర్సింలు, రాములు, విజయ్ ప్రకాష్, పురుషోత్తం, సదానందం, జనార్ధన్, స్వరూప, ఉమా, సుజాత, సరస్వతి, పద్మచారి, సునీత, ఇందిరా, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవుల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**గండిపేట(క్రైం మిర్రర్):** తల్లిపాలు శిశువుకు ఔషధంలా పని చేస్తాయని అంగన్‌వాడీ టీచర్ కె.సుధారాణి, ఎస్.నళిని, కె.అనితలు అన్నారు. మంచిరేవుల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల ప్రాముఖ్యత గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా తల్లులకు ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ముర్రుపాలు గురించి తల్లులకు అవగాహన కల్పిస్తు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని సూచించారు. ఆ పాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాలు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ పరవళ్లతో సందర్శకులకు కనువిందు







**వనపర్తి ఆగస్టు 5 క్రైమ్ మిర్రర్ :** ఒకప్పుడు నిత్యం జలకళతో కళకళలాడే కృష్ణానది ప్రస్తుతం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పుష్కర ఘాట్ ప్రాంతంలో ఉన్న కృష్ణానది వేసవికాలంలో మొన్నటి వరకు వట్టిపోయి ఎడారిని తలపించింది.నేడు.. రంగాపురం పుష్కరఘాట్ పరివాహక కృష్ణానది జూరాల నుంచి వస్తున్న వరదనీటితో సందర్శకులను కనువిందు చేస్తూ నీటితో కృష్ణమ్మ ఉప్పొంగుతూ కనబడుతోంది చాలా రోజుల తర్వాత కృష్ణానదిలో నీరు కనబడటంతో సందర్శకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తాజా పంటల విస్తీర్ణం పై పిజెటిఎయు నివేదిక

## గత ఏడాది తో పోలిస్తే 10 శాతం అధిక విస్తీర్ణం లో పంటలు

## ఎల్ నినో ప్రభావం నుంచి రైతులకి కొంత ఉపశమనం

**గండిపేట(క్రైం మిర్రర్):** పిజెటిఎయు లో గత ఏడాది స్థాపించిన డిజిటల్ వ్యవసాయం, సాంకేతికత కేంద్రం లోని రిమోట్ సెన్సింగ్ అండ్ జి.ఐ.ఎస్ వ్యవస్థ సేకరించిన ఉపగ్రహ చాయా చిత్రాల విశ్లేషణ ద్వారా వచ్చిన తాజా పంటల విస్తీర్ణం వివరాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య విడుదల చేసారు. జూలై 29,2026 వరకూ తెలంగాణా లో సాధారణ పంటల విస్తీర్ణం సుమారు 98 లక్షల 13 వేల ఎకరాలు కాగా అందులో సుమారు 33 లక్షల ఎకరాల విస్తీర్ణం లో (34 శాతం ) ఇప్పటికే వివిధ పంటల విత్తనాలు నాటారని ఆయన తెలిపారు. గత ఏడాది ఇదే సమయం తో పోలిస్తే ఇది పది శాతం అధికమని జానయ్య పేర్కొన్నారు. అత్యధిక విస్తీర్ణం లో పంటలు విత్తిన జిల్లాల్లో యాదాద్రి భువనగిరి(57 శాతం), మేడ్చల్ మల్కాజ్ గిరి (54 శాతం ),జనగామ (51 శాతం) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయని ఆయన






వివరించారు. అదే విధం గా అతి తక్కువ విస్తీర్ణం లో విత్తనాలు నాటిన జిల్లాల్లో ఖమ్మం( 16 .5 శాతం), వనపర్తి (17.3 శాతం),వరంగల్ (20.1 శాతం) చివరి మూడు స్థానాల్లో ఉన్నాయన్నారు. పంటల వారీ వివరాలు పరిశీలించి నట్లయితే గత ఏడాది వలే ఈ ఏడాది కూడా వరి,పత్తి,మొక్కజొన్న పంటలు సాగు విస్తీర్ణం లో సింహ భాగం ఆక్రమించాయని జానయ్య తెలిపారు. అయితే పప్పు ధాన్యాలు,నూనె గింజలువిస్తీర్ణం లో గత సంవత్సరం తో పోలిస్తే కొంత పెరుగుదల కనిపించిందనీ, ప్రభుత్వం చేపట్టిన పంటల మార్పిడి అవగాహన కార్యక్రమాల ఫలితమే ఈ పెరుగుదల కి కారణం అని అల్దాస్ జానయ్య వివరించారు.



## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి

### శివరాంపల్లిలోని అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**గండిపేట(క్రైం మిర్రర్):** తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పి జీవన్దాస్ డి రమేష్ లు అన్నారు. బుధవారం శివరాం పల్లి లోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు బాలింతలు గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందరూ తీసుకోవాలని సూచించారు. పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్య వంతమైన పౌరులుగా ఎదుగుతారన్నారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు ఎం జ్యోతి, జయ శ్రీలు మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే తల్లి ( ముర్రుపాలు) పట్టించాలని, ముర్రుపాలలో ఉన్న పోషకాలు, రోగనిరోధక శక్తి శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్యాకెట్ పాలను ఆశ్రయించకుండా తల్లిపాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శిశువు పుట్టినప్పటి నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు అందించాలని, దీంతో పిల్లల శారీరక, మానసిక వికాసం మెరుగుపడటంతో పాటు వ్యాధిని రోధక శక్తి పెరుగుతుందన్నారు. ని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని వైద్యాధికారులు గౌరీ తెలిపారు. ప్రతి గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల సహాయకురాళ్లు సుశీల, సంగీత, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## చేయూతే...! చైతన్యం..!!

### అంగవైకల్యుడికి ఎలక్ట్రిక్ వీల్‌చైర్ బహుకరణ....

మిత్రుల మానవత్వం.. అంగవైకల్యుడి జీవితంలో కొత్త వెలుగు...

మస్కులర్ డిస్ట్రోఫీతో మంచానికే పరిమితమైన యువకుడికి ఎలక్ట్రిక్ వీల్‌చైర్ బహుకరణ

సీఐ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో మిత్రుల సేవా కార్యక్రమం.. పలువురి ప్రశంసలు...



**కోదాడ ఆగస్టు 05 క్రైమ్ మిర్రర్ :** సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని మరోసారి నిరూపించిన సంఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం మంగళకుంట తండాలో చోటుచేసుకుంది. మస్కులర్ డిస్ట్రోఫీ (నరాల బలహీనత) వ్యాధితో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉన్న ఓ ఉన్నత విద్యావంతుడికి మిత్రులందరి సహకారంతో ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను బహుకరించారు. బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను కొనుగోలు చేశారు. అనంతరం కోదాడ సీఐ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో బాధితుడి ఇంటికి వెళ్లి, అందరి సమక్షంలో వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సైదులు గౌడ్ మాట్లాడుతూ, అవసరంలో ఉన్న వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మిత్రుల సేవాభావం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నీలం శేఖర్, జైలు వార్డెన్ తిరుమల్ యాదవ్, జేఎల్‌ఎం యాదగిరి, వేముల సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## యేల్మెటి అమరేందర్ రెడ్డికి ఉత్సవ సమితి కమిటీల ఆహ్వానాలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని 62వ డివిజన్ లోని మల్లాపూర్, బాలాపూర్ ఆషాఢ మాస బోనాల సందర్భంగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డిని 6, 7తేదీలలో జరిగే తొట్టెల ఊరేగింపులో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా బజరంగ్ యూత్ అసోసియేషన్, జై భీమ్ యూత్ ఇన్వైట్స్, భూ లక్ష్మమ్మ యూత్ అసోసియేషన్, రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ, జొన్నాడ పోచమ్మ దేవాలయ కమిటీ, బాలాపూర్ ఎల్లమ్మ తల్లి యూత్ అసోసియేషన్, ఆల్ ఫ్రెండ్స్ యూత్, జేఎస్ఆర్ కమిటీ, చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీల సభ్యులు ఆహ్వానించడం జరిగింది.



## విధి నిర్వహణలో సేవలందించిన జీహెచ్ఎంసీ కార్మికుడు సుబ్బయ్యకు నివాళి

### కుటుంబానికి పరామర్శ.. జీహెచ్ఎంసీ జీవోలు అమలు చేసి రూ.10 లక్షల బీమా కల్పించాలని సీఐటీయూ డిమాండ్

### తోటి కార్మికుల నుంచి ఆర్థిక సహాయం..

### కార్మిక సంక్షేమంపై అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

గండిపేట(క్రైం మిర్రర్): గండిపేట్ మండలం నార్సింగి జీహెచ్ఎంసీ పరిధిలోని మణికొండ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుడు సుబ్బయ్య మంగళవారం రాత్రి ఆకస్మికంగా ఛాతీ నొప్పి, కడుపు నొప్పితో అస్వస్థతకు గురై తన నివాసమైన నేక్నంపూర్ వైఎస్సార్ కాలనీలో మృతి చెందారు. ఈ ఘటన తోటి కార్మికులను, కుటుంబ సభ్యులను విషాదం లో ముంచెత్తింది. సుబ్బయ్య మృతదేహానికి సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జాజాల రుద్రకుమారి, జీహెచ్ఎంసీ నార్సింగి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మైపాల్ యాదవ్, కార్యదర్శి ఎస్. జనార్దన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను, అదే జీహెచ్ఎంసీలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న ఆయన కుమారుడు శేఖర్ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జాజాల రుద్రకుమారి మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీ జీహెచ్ఎంసీలో విలీనమై ఏడాది గడిచినా ఇప్పటికీ కార్మికులకు జీహెచ్ఎంసీ జీవోలు అమలు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు అందించినప్పటికీ ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. మున్సిపాలిటీ నుంచి జీహెచ్ఎంసీలో విలీనమైన రోజు నుంచే కార్మికులకు జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ప్రమాద బీమా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే అంత్యక్రియల ఖర్చుల కోసం ప్రస్తుతం ఇస్తున్న రూ.10 వేల స్థానంలో కనీసం రూ.50 వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. ప్రతిరోజూ చెత్తాచెదారం, అపరిశుభ్ర వాతావరణంలో పని చేసే పారిశుధ్య కార్మికులు అనేక రకాల వ్యాధుల బారిన పడి అకాల మరణాలు చెందుతున్నారని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల పరిస్థితిలో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోటి కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుబ్బయ్య కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సాజిద్, లక్ష్మీరాణి, రమా, మనీలా, జయమ్మ, చంద్రకళ, రమ్య, సునీత, ఈశ్వరి తదితర కార్మికులు పాల్గొని మృతుడికి ఘనంగా నివాళులర్పించారు.

## సి.పి.ఎం హవేలి కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు 29వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సిపిఎం హవేలి కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి, సిపిఎం మాజీ శాసనసభ పక్ష నాయకులు కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక బోడేపూడి చౌక్‌లో సంతాప సభను సిపిఎం ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు అధ్యక్షత వహించారు. ముందుగా కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు చిత్రపటానికి సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ సి.పి.ఎం పార్టీ పతాకావిష్కరణలో చేసినారు బోడేపూడి వెంకటేశ్వరరావు సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు తన జీవితమంతా పేదలు, రైతులు, కార్మికులు, శ్రమజీవుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన మహోన్నత కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు. శాసనసభలో ప్రజల సమస్యలను నిర్భయంగా ప్రస్తావించి ప్రజల తరఫున గళమెత్తిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఉత్తర



దక్షిణ ఏరియా శాఖ కార్యదర్శిలు సత్తెనపల్లి శ్రీను, కందాల వికాస్ రెడ్డి, యువజన సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ప్రముఖ లాయర్లు ఏడునూతల శ్రీనివాసరావు, జక్కంపూడి నాగేశ్వరరావు, హవేలీ కమిటీ సభ్యులు కత్తుల అమరావతి, ఎల్లావుల రమ, పందుల నాగమణి, తాళ్లపూడి మంగమ్మ, పోతురాజు వెంకటి, చిలకల వెంకటేశ్వర్లు, కుర్రి వెంకటస్వామి, జట్ల ఆనందరావు, తిప్పర్తి నరసింహ, తోట నాగరాజు, వడ్డేపల్లి నరేంద్ర, గొర్రెముచ్చు నాగేశ్వరరావు, చారు ప్రసాద్, దంతాల నరసింహారావు, శాఖ కార్యదర్శిలు చల్ల మహేష్, మాజీ హవేలీ కార్యదర్శి ధనియాకుల నాగేశ్వరరావు, వేదగిరి మురహరి, కర్ల వీరస్వామి, సీనియర్ నాయకులు పెద్ది నాగయ్య, యలమర్ది నారాయణరావు, దంతాల కేశవులు, బొగ్గరపు పాపారావు, మచ్చ భాస్కరరావు, నాయకుడు కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావుకు ఘన నివాళు లర్పించారు.

## నార్సింగిలో ఘోర రోడ్డు ప్రమాదం..

# సూపర్వైజర్ మృతి

### అతివేగంగా వచ్చిన ఎర్టిగా కారు ఢీకొట్టడంతో విషాదం

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేట్ సంస్థలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి మృతిచెందాడు. మృతుడు శేరిలింగంపల్లి మండలం న్యూ హఫీజ్‌పేట్‌కు చెందిన సోడా ప్రవీణ్ (33)గా గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి సుమారు 12:25 గంటల సమయంలో గచ్చిబౌలి సమీపంలోని మై హోమ్ అవతార్ జంక్షన్ -- ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై ప్రవీణ్ తన హీరో ప్యాషన్ మోటార్ సైకిల్ ఏపీ28డిఎక్స్5698పై వెళ్తుండగా, అదే మార్గంలో అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన మారుతి ఎర్టిగా కారు టిజి05టిపి0389 బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్టార్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన ఎర్టిగా కారు డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసుల విజ్ఞప్తి...**

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నార్సింగి పోలీసులు సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అతివేగంతో వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ ధరించి నిర్ణీత వేగ పరిమితిలోనే ప్రయాణించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడంతో పాటు నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకుని అప్రమత్తంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

## పంపిణీ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### 324 బస్తాల పీడీఎస్ బియ్యం, డీసీఎం వాహనం స్వాధీనం

### రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మార్చాల గ్రామ పరిధిలోని శ్రీ రామకృష్ణ రైస్ మిల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు సంబంధించిన బియ్యాన్ని అక్రమంగా డీసీఎం వాహనంలో లోడ్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై డీటీ హేమ్లా నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసుల సహకారంతో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. తనిఖీల్లో సుమారు 324 బస్తాల పీడీఎస్ బియ్యం (దాదాపు 162 క్వింటాళ్లు) అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేసినట్లు అధికారులు గుర్తించారు. వెంటనే బియ్యాన్ని, అలాగే తరలింపునకు ఉపయోగిస్తున్న డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రైస్ మిల్ యజమానిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో సివిల్ సప్లై అధికారులు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# విద్యార్థులకు జాతీయ సైబర్ జాగృత్ దివస్ అవగాహన కార్యక్రమం

## సైబర్ నేరాలపై ప్రజల్లో అప్రమత్తత పెరగాలి -- నాంపల్లి సీఐ దూది రాజు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో, సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దూది రాజు అన్నారు. జాతీయ సైబర్ జాగృత్ దివస్ సందర్భంగా, మర్రిగూడ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన "సురక్ష తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ దిశగా" ప్రజా అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులకు సైబర్ భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ దూది రాజు మాట్లాడుతూ.. ప్రస్తుతం పెట్టుబడుల పేరుతో, స్టాక్ మార్కెట్‌లో భారీ లాభాలు వస్తాయంటూ, ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని, మోసగాళ్లు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయనే ఆశతో, తెలియని వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని సూచించారు. ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ చట్టబద్ధమైనదేనా, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా, అధికారిక వెబ్‌సైట్, రిజిస్ట్రేషన్ వివరాలు ఉన్నాయా అనే, విషయాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే లింకులు, గుర్తు తెలియని ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఫేక్ యాప్‌లను నమ్మి బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే, ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం కానీ, www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే, డబ్బు తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని సీఐ దూది రాజు వివరించారు. ప్రజల్లో అవగాహన పెరగడమే సైబర్ నేరాలను అరికట్టేందుకు, అత్యంత ప్రభావవంతమైన మార్గమని, ప్రతి విద్యార్థి తన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలకు కూడా ఈ విషయాలను తెలియజేసి, సైబర్ భద్రతకు రాయబారిగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం మర్రిగూడ ఎస్ఐ రాంబాబు విద్యార్థులకు సైబర్ నేరాలపై మరికొన్ని జాగ్రత్తలను వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత, ఆన్‌లైన్ గేమింగ్, ఫేక్ ఉద్యోగాల ప్రకటనలు, డిజిటల్ అరెస్ట్, క్యూ ఆర్ కోడ్ స్కామ్‌లు, పెట్టుబడి మోసాల వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రతిజ్ఞ చేయించి, సైబర్ నేరాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సంకల్పం చేయించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సమాఖ్య సమావేశంలో ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలపై అవగాహన

### ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయంతో పనిచేయాలి: డీఆర్‌డీఓ జ్యోతి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05:** జిల్లా సమాఖ్య 107 సమావేశం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు యోగేశ్వరి అధ్యక్షతన బుధవారం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జ్యోతి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ, డీఎంహెచ్‌వో శాఖ అధికారులు, వయోజన విద్య శాఖ ఉప సంచాలకులు, టాస్ జిల్లా కోఆర్డినేటర్, ఎస్‌బీఐ ఆర్‌సెటీ మేనేజర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి, ఏడీ ఎన్‌ఏసీ, డీసీసీబీ జీఎం, ఎస్‌పీఎం--సెర్ప్ తదితర అధికారులు పాల్గొని తమ శాఖల కార్యక్రమాలను వివరించారు.అనంతరం జిల్లాలోని 23 మంది మండల సమాఖ్య అధ్యక్షులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో 23 మంది మండల సమాఖ్య అధ్యక్షులు, డీపీఎంలు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయండి

### జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమంపై కీలక చర్చలు

### బాదిని శ్రీను, కొత్తకొండ సత్యం





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పటాన్‌చెరు నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు బాదిని శ్రీను, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. పటాన్‌చెరులోని ఐబీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించనున్న మహాసభకు నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, బాధ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు, ప్రభుత్వ పరంగా సాధించాల్సిన డిమాండ్లు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టు ఐక్యంగా పాల్గొని సంఘ బలోపేతానికి సహకరించాలని అధ్యక్షుడు బాదిని శ్రీను, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం విజ్ఞప్తి చేశారు.

## 10 న జరిగే జైలుబరోను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వ్యవసాయ మార్కెట్, సివిల్ సప్లై గోదాం, ఇతర ఫార్ బాయిల్డ్ రైస్ మిల్లల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులను కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఏళ్లుగా పోరాడి సాధించిన 8 గంటల పని స్థానంలో 12 గంటలకు పెంచారని, విద్యుత్ సవరణ బిల్లుల పేరుతో రైతులపై భారాలు మోపుతున్నారని, సిపిఐ(ఎం) ఇతర వామపక్షాల సహకారంతో యూపీఏ హయాంలో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి చివరకు పథకాన్ని తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దారతత్వం చేస్తుందని పెట్టుబడిదారులకు అనుకూలమైన చట్టాలను తీసుకొచ్చి పేదల పొట్టలు కొడుతుందన్నారు. పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబరుకోళ్లు తీసుకు రావడం బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగమేనన్నారు. ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు రంగాల్లోకి మార్చిందని ఆయన ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని విబిజి రాంజీగా చట్టంగా పేరు మార్చిందన్నారు. విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జరిగే జైలుబరో కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని బిజెపి ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెరుకు శ్రీను, తిరపయ్య, చల్లగుండ్ల నాగయ్య, రవి, ఉపేందర్, ఆంజనేయులు, పాపయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలి

### సౌత్ జోన్--1 తైక్వాండో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05: క్రీడలు ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగం కావాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్‌లోని ఆరిజిన్ పాఠశాలలో నిర్వహించిన సీబీఎస్ఈ పాఠశాలల సౌత్ జోన్--1 తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించారు. ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 3,000 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ అబ్జర్వర్ దురై, ఆల్ఫా స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రతినిధులు, ఆరిజిన్ పాఠశాల యాజమాన్యం, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతే సమాజ రక్షణకు కవచం -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్.

**నల్గొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ, కొత్త రూపాలు దాల్చుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచడమే, నేర నియంత్రణకు అత్యంత ప్రభావవంతమైన మార్గమని, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ అన్నారు. ప్రజల భద్రతను కేవలం చట్టపరమైన చర్యలతోనే కాకుండా, ముందస్తు అవగాహనతో కూడా సాధించాలనే లక్ష్యంతో, నల్గొండ జిల్లా పోలీసు శాఖ నిరంతరం వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే "సైబర్ జాగృతి దివస్" కార్యక్రమంలో భాగంగా, "సురక్షా కా తిరంగా -- స్టే అలర్ట్, స్టే అవేర్, స్టే సైబర్ సేఫ్" అనే ప్రత్యేక నినాదంతో, నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం భారీ సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలను ఉద్దేశించి సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ పవార్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తోందని, నేరం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, నేరం జరగకుండా ముందుగానే ప్రజలను చైతన్యవంతులను చేయడమే తమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు కనిపించని శత్రువుల వంటివని, క్షణాల్లో ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకునే ప్రమాదం ఉన్నందున, ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంపై కనీస అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజల్లో సైబర్ అవగాహన పెంచేందుకు, పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో నిరంతర ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు సైబర్ భద్రతకు రాయబారులుగా మారి తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి కనీసం పది మందికి సైబర్ భద్రతపై సమాచారం అందిస్తే, సమాజంలో సైబర్ నేరాల నివారణకు గొప్ప మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం




సోషల్ మీడియా, నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లు, స్టాక్ మార్కెట్ యాప్‌లు, క్రిప్టో పెట్టుబడులు, లోన్ యాప్‌లు, క్యూ ఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్ ఫ్రాడ్‌లు, కస్టమర్ కేర్ పేరుతో వచ్చే కాల్స్, కొరియర్ ఫ్రాడ్‌లు, "డిజిటల్ అరెస్ట్" మోసాలు వంటి అనేక రూపాల్లో నేరగాళ్లు, ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఎస్పీ హెచ్చరించారు. అధిక లాభాల ఆశ చూపించి పెట్టుబడులు పెట్టించే మోసాలు, ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నాయని, ఏ సంస్థలోనైనా పెట్టుబడి పెట్టే ముందు ప్రభుత్వ అనుమతులు, అధికారిక వెబ్‌సైట్, రిజిస్ట్రేషన్ వివరాలు పరిశీలించడం తప్పనిసరి అని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే మోసగాళ్లను నమ్మవద్దని, ఏ ప్రభుత్వ ఉద్యోగమూ డబ్బులు తీసుకుని ఇవ్వబడదని ఎస్పీ స్పష్టం చేశారు. వీడియో కాల్ ద్వారా తాము పోలీసులు, సీబీఐ, ఈడీ అధికారులు అంటూ భయపెట్టి డబ్బులు డిమాండ్ చేసే "డిజిటల్ అరెస్ట్" మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయరని స్పష్టంగా తెలిపారు.తెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని ఎస్పీ హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా, 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా, డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, సమాజంలో సైబర్ చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నాయకత్వంలో నల్గొండ పోలీసులు ఆధునిక నేరాల నియంత్రణలో, ముందంజలో ఉన్నారని పలువురు అభిప్రాయపడ్డారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజలలో విశ్వాసం పెంపొందించడంలో కూడా, జిల్లా పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఆదిరెడ్డి, ఎస్‌బీ సీఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఎస్ఐ సైదాబాబు, వివిధ విద్యాసంస్థలకు చెందిన సుమారు 2 వేల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో జిల్లా ఎస్పీ "సురక్షా కా తిరంగా" పోస్టర్‌ను ఆవిష్కరించి, సైబర్ భద్రతపై అవగాహన ప్రతిజ్ఞ చేయించారు.

# భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం... జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

## రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత కలుగుతుంది

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను పూర్తిగా పరిష్కరించి శాశ్వతమైన, పారదర్శకమైన భూ రికార్డులను రూపొందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం భూ రీ-సర్వే పై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పాల్గొని రైతులకు, గ్రామ ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రజలు భూ సర్వే పై అడిగిన పలు సందేహాలకు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గ్రామంలో ముందుగా రెవెన్యూ గ్రామ సరిహద్దులను పూర్తిగా ఖరారు చేస్తున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ భూములు, భూసేకరణ జరిగిన ప్రాంతాలు, ఇతర ప్రత్యేక భూములను గుర్తించి వేరు చేస్తున్నామని వివరించారు. తరువాత మాత్రమే వ్యవసాయ భూములు, రైతుల వ్యక్తిగత భూములను క్షేత్రస్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో కొలిచి సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, ఆన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న



విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కొన్నారని తెలిపారు. కొంతమందికి తక్కువ విస్తీర్ణం నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను సరిచేస్తామని చెప్పారు. గ్రామంలోనీ ప్రతి రైతుకు 48గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో పారదర్శకంగా జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని విశ్వసించి భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. కాకరవాయి, బేతుపల్లి గ్రామాల్లో రీ-సర్వే నిర్వహించిన సందర్భం గుర్తుచేస్తూ, అందుకే ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి పూర్తి వివరాలు తెలియజేస్తున్నామని చెప్పారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి 60 రోజుల గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. ఆనతరం నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీఓ భవనం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి తహసీల్దారు రాంప్రసాద్, ఎంపిడివో ఎర్రయ్య, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ట్రామడాల్ మాత్రల విక్రయం.. ఇద్దరు అరెస్ట్...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ, సాయినగర్‌లో ఉన్న ప్రైమ్ ఫార్మసీలో ట్రామడాల్ హైడ్రోక్లోరైడ్ 50 ఎంజీ సైకోట్రోపిక్ మాత్రలను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అక్రమంగా విక్రయిస్తున్నారన్న సమాచారంతో మాదాపూర్ పోలీసులు బుధవారం దాడి చేసి ఫార్మసీ యజమాని తోర్రి వెంకటేశం (32), డెలివరీ బాయ్ బర్లకాడి శ్రీకాంత్ (32)లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 821 స్ట్రిప్‌లు మొత్తం 6,568 మాత్రలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో సుమారు 328.4 గ్రాముల ట్రామడాల్ హైడ్రోక్లోరైడ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు నారాయణఖేడ్‌కు చెందిన రాథోడ్ ప్రకాశ్ నుంచి ఈ మాత్రలను అక్రమంగా కొనుగోలు చేసి, నగదు తీసుకుంటూ ఫార్మసీతో పాటు డెలివరీ ద్వారా కూడా విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. గత కొన్ని నెలలుగా సుమారు 100 నుంచి 150 మంది వినియోగదారులకు ఈ మాత్రలు సరఫరా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు కొనసాగుతుండగా, సరఫరా గొలుసు, కొనుగోలుదారులు, డిజిటల్, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోంది. చట్టబద్ధమైన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా సైకోట్రోపిక్ మందుల విక్రయం శిక్షార్హమైన నేరమని పోలీసులు హెచ్చరించారు.

## కార్పొరేషన్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలి - వై విక్రమ్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంపై వరుసగా వివిధ అధికారులపై అవినీతి ఆరోపణలపై జిల్లా మంత్రి, కమిషనర్ విచారణ జరిపించి నిజ నిజాలు నిగ్గు తేల్చాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశం బుధవారం సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో పారుశుద్ధ్య వాహనాలకు సంబంధించి డీజిల్ వినియోగం వివాదాస్పదంగా మారింది అని మీడియాలో వార్తలు వస్తున్నాయి అని, లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగింది అని పలు అనుమానాలు వున్నాయి అని వెంటనే ఈ తతంగం పై విచారణ జరిపించి ఖమ్మం నగర ప్రజలు ముందు వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఓ వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ లబ్ధిదారులను పది వేలు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారు అని వార్తలపై అధికారులు విచారణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత కొంత కాలంగా ఖమ్మం కార్పొరేషన్ అధికారులపై వివాదాలు వస్తున్నాయి అని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాల్సిన వున్న కొద్దిమంది అధికారులపై వివాదాలు పెరుగుతున్నయి అని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి, కార్పొరేషన్ కమిషనర్ ఈ వరస సంఘటనలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అని వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ సమయంలో టూ టౌన్ కమిటీ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె వెంకన్న బాబు, భద్రం, డి వీరబాబు, శెట్టి రవీంద్రర్, హుస్సేన్, నరకంటి కుమారి, ఖీఖీ తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో యూడీఐడీ కేంద్రం ప్రారంభం




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 5: మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు (యూడీఐడీ) కేంద్రాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) బుధవారం సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం వారు యూడీఐడీ కేంద్రాన్ని పరిశీలించి, కేంద్రం ద్వారా దివ్యాంగులకు అందించనున్న సేవలు, పనితీరుపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో యూడీఐడీ కేంద్రం కీలకంగా పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి వేగవంతంగా గుర్తింపు కార్డులు జారీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల కో-ఆర్డినేటర్ డాక్టర్ మాతృనాయక్, డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రాహుల్, డీఆర్‌డీఓ వై. శేఖర్‌రెడ్డి, ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగయ్య, తహసీల్దార్ పి. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ దీపా, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం- చనిపోయిన కార్మికుడు కుటుంబానికి శాపం

**ప్రభుత్వ ఉత్తర్వులను పట్టించుకోని అధికారులు**

**చనిపోయిన కార్మికుడికి నివాళులు**

**సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం జీవిత బీమా సదుపాయం కల్పిస్తే ప్రీమియం చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యం వలన కార్మికుడు కుటుంబానికి శాపంగా మారిందని మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక భద్రతగా వర్తించే భీమా అందుకోలేకపోవటానికి కారుకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు కోరారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామపంచాయతీ నందు పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బలుసుపాటి ప్రసాదు మృతి చెందారు. మృతి చెందిన సమాచారం అందిన వెంటనే సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి మృతునికి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించే సౌకర్యం కల్పించిన ప్రభుత్వ ఉత్తర్వులను బేకాతర్ చేస్తూ ప్రీమియం చెల్లింపులో అధికారుల అసమర్థత వలన భీమా పాలసీ చెల్లించకపోవడంతో ఆర్థికంగా మృతుని కుటుంబం నష్టపోతుందని దీనికి ఏ అధికారి బాధ్యత వహిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే భీమా ప్రీమియం చెల్లింపులో నిర్లక్ష్యం వలన కార్మికుడి కుటుంబం వీధిన పడుతుందని కార్మికుడు కుటుంబాలకు రక్షణ కల్పించవలసిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తే నష్టపోతున్న ఆ కుటుంబానికి అధికారులు ఏ సమాధానం చెప్తారని ప్రశ్నించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి అండగా ఉండి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కో కన్వీనర్ దూదిగం బసవయ్య పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు గంతాల నాగేశ్వర రావు, శ్రీను , రవీంద్రా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధం: పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి సైబర్ జాగృక్త దివస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు 'సురక్ష కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ' "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితాన్ని అపూర్వంగా సులభతరం చేసినప్పటికీ, అదే సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజల సొమ్ము, వ్యక్తిగత సమాచారం, గోప్యతపై దాడులు చేయడం ఆందోళనకరంగా మారిందన్నారు. నగదులావాదేవీల స్థానంలో యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, డిజిటల్వాలెట్లు, ఆన్లైన్ కొనుగోళ్లు, సామాజిక మాధ్యమాల వినియోగం విస్తరించడంతో సైబర్ నేరాలకు అవకాశాలు పెరిగాయని అన్నారు. సైబర్ నేరాల నివారణలో ప్రతి పౌరుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఒటీపీ, యూపీఐ పిన్, సీవీవీ సంఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదన్నారు. తెలియని లింక్ లను నొక్కకూడదన్నారు. ప్రతి ఖాతాకు వేర్వేరు బలమైన సంకేత పదాలను ఉపయోగించాలన్నారు. రెండు దశల ధృవీకరణ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన సందేశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అనుమానాస్పద కాల్ వస్తే వెంటనే కాల్ నిలిపివేసి సంబంధిత సంస్థ అధికారిక నంబర్లకు సంప్రదించాలన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు, నకిలీ వెబ్సైట్లు, నకిలీ మొబైల్ యాప్లు, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రకటనలు, ఉద్యోగాల పేరుతో మోసాలు, పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరింపులు, ఓటీపీలు, యూపీఐ అభ్యర్థనలు, క్యూఆర్ కోడ్ల ద్వారా డబ్బు దోచుకునే కొత్త పద్ధతులు విస్తృతంగా పెరిగాయని, నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో మరింత చురుకుగా మారుతుండగా, సాధారణ ప్రజలలో అవగాహన అంతే వేగంగా పెరగకపోవడం సమస్యను మరింత క్లిష్టతరం చేస్తోందన్నారు. ప్రతి నెల వందల



సంఖ్యలో సైబర్ మోసాలపై ఫిర్యాదులు నమోదవుతున్నాయని, లక్షల రూపాయల మేర ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అత్యంత విద్యావంతులు కూడా నేరగాళ్ల మానసిక వ్యూహాలకు మోసపోవడం ఈ నేరాల స్వరూపాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఒక్కసారి బ్యాంకు వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ లేదా వ్యక్తిగత సమాచారం నేరగాళ్ల చేతికి చేరితే కొన్ని నిమిషాల్లోనే బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయని తెలిపారు. ఇటీవలి కాలంలో ప్రమాదకరంగా మారిన నేరాల్లో 'డిజిటల్ ఆరెస్టు' మోసాలని, కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసు అధికారులు పేర్లు చెప్పి వీడియో కాల్ ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ గంటల తరబడి ఫోన్లోనే ఉంచి వారి నుంచి లక్షల రూపాయలు బదిలీ చేయించుకునే సంఘటనలు వెలుగు చూశాయని, అలాగే పెట్టుబడి పెడితే రోజుల్లోనే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మిస్తూ నకిలీ ట్రేడింగ్ యాప్ల ద్వారా లక్షల రూపాయలు కాజేసే సంఘటనలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన లింక్లను తెరవడం, అపరిచిత యాప్లను డౌన్లోడ్ చేయడం, ఓటీపీలు చెప్పడం, క్యూఆర్ కోడ్లను విచక్షణారహితంగా స్కాన్ చేయడం, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలను అధికంగా పంచుకోవడం, ఒకే సంకేత పదాన్ని అన్ని ఖాతాలకు ఉపయోగించడం వంటి అలవాట్లు నేరగాళ్లకు అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు. ఆన్లైన్ మోసాలు లేదా ఆర్థిక సైబర్ నేరాలు జరిగితే బాధితులు వెంటనే టోల్-ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఇది 24 గంటలూ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, భానుప్రకాష్, ఉస్మాన్ షరఫ్, రవికుమార్, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

## రూ. 1.40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 05: పటాన్‌చెరు, ముత్తంగి డివిజన్ల పరిధిలో రూ. 1.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. నందన్ ప్యారడైజ్ కాలనీలో రూ. 67.50 లక్షలతో సీసీ రోడ్లు, డీఎన్ కాలనీలో రూ. 36.50 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణం, వెలిమల స్మశానవాటికలో రూ. 36.08 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి కాలనీకి సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, విద్యుత్, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## పిల్లిగుండ్ల సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి :** పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ జంగంపేట స్వాతి కాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు పెద్ద ఎత్తున హాజరై కాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు కాంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి, ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువై గ్రామాభివృద్ధికి విశేష సేవలు అందించాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్ రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడపాటి చంద్రమౌళి, శంకర్‌పల్లి మండలానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.